నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్

ఖానాపూర్ టౌన్, జనవరి 11 : నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు ఖానాపూర్ సీఐ దబ్బెట మోహన్ పేర్కొ న్నారు. గురువారం నిర్మల్‌లోని కరీం కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నంబర్ ప్లేట్లు, పెండింగ్ చలాన్లు , సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 4 ఆటోలు, 52 ద్విచక్ర వాహనాలను పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధ నలు పాటిస్తూ ప్రయాణించే సమయంలో వాహనానికి సంబందించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ఎవ రైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమా చారం అందించా లన్నారు. ప్రతి కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గుర్తించవచ్చని పేర్కొ న్నారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్ర మంలో సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాధీనం చేసుకున్న వాహనాల వద్ద సీఐ, పోలీసులు

ఇంటి బాట పట్టిన విద్యార్థులు

నిర్మల్ అర్బన్/దస్తురాబాద్, జనవరి 11 : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు ప్రభుత్వం సంక్రాం తి సెలవులను ప్రకటించింది. ఈ నెల 12 నుండి 17వరకు సెలవులను ప్రకటిం చగా.. 18వ తేదీన పాఠశాలలు ప్రారంభం కానున్నాయి. గురువారం వసతి గృహాలకు సెలవులు ప్రకటించ డంతో విద్యార్థులు ఇంటి బాట పట్టా రు. తల్లిదండ్రులు హాస్టళ్లకు వచ్చి పిల్లలను తీసుకెళ్లారు. అలాగే దస్తురాబాద్ కేజీబీవీ, ఆశ్రమ బాలికల పాఠశాల, మల్లా పూర్ గోండు గూడెం ఆశ్రమ పాఠశాలలో సందడి నెలకొంది.

ఇండ్లకు వెళ్లేందుకు రెడీ అవుతున్న విద్యార్థులు

వైద్య కళాశాల స్థలం పరిశీలన

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 11 : నిర్మల్ జిల్లా కేంద్రంలోని దవాఖాన స్థలం, వైద్య కళాశాల స్థలాన్ని స్థానిక నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. దవాఖాన బిల్డింగ్ వద్ద ఉన్న ఖాళీ స్థలం, కళాశాల వద్ద ఉన్న స్థలాన్ని ఆయన పర్యవేక్షించారు. భవి ష్యత్‌లో భవనాల అవసరాల కోసం స్థలాన్ని పరిశీలించారు. వైద్య కళాశాల ప్రిన్సి పాల్ జీవీడీఎస్ ప్రసాద్, సూపరింటెండెంట్ సునీల్, తదితరులు ఉన్నారు.

నేడు జాతీయ యువజన దినోత్సవం

■ ఐక్యతా సేవపై ప్రత్యేక కథనం

భైంసా, జనవరి 11 : లే.. మేలుకో.. లక్ష్యం చేరుకునే వరకు విశ్రమించకు అన్నారు స్వామివివేకానంద. వజ్ర సంకల్పం ఉన్న యువత ఈ దేశానికి అవసరం అన్నారా యనా.. జాతి నిర్మాణంలో యువత భాగ స్వామ్యం ఎంతో కీలకం. శుక్రవారం జాతీ య యువజన దినోత్స వం నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న పలువురు యువ కులు సామాజిక బాధ్యతగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఐక్యతా సేవా సమితి ఆధ్వర్యంలో అందరి మన్ననలు అందుకుంటున్నారు. భైంసాలో ఐదు సంవ త్సరాల నుంచి ఐక్యతా సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ములుగు యోగేశ్, సిందే సాయి పటేల్, యాదవ్ యోగేశ్, సందీప్, భీంశంకర్ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రోడ్లపై పడుకున్న యాచకులకు అండగా ఉంటు న్నారు. ఆహారం అందించి వారికి కటింగ్ చేయించి కొత్త బట్టలు వేసి వారి రూపు రేఖ లను మారుస్తారు. మతిస్థిమితం సరిగా లేని యాచకుల్లా ఉండే వారిలో ఎవరైనా గాయప డినా, ప్రమాదం బారిన పడినా వెంటనే దవా ఖానకు తీసుకెళ్లి వైద్యం అందేలా చేస్తారు. అంతేకాకుండా అనాథ శవాలకు అంతిమ సంస్కారాలు చేస్తారు. దిక్కులేనోడికి దేవుడే దిక్కు అంటారు. కాని దిక్కుమొక్కు లేని వారు కాలం చేస్తే వారిని కాటికి చేర్చే విధంగా సంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు చేస్తారు.

రక్తదానం చేస్తున్న సేవా సమితి సభ్యుడు (ఫైల్)

విద్యార్థుల భవిష్యత్‌కు చదువే పునాది

నిర్మల్ అర్బన్, జనవరి 11 : విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు చదువే పునాది అని డీఈవో రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువా రం జిల్లా కేంద్రంలోని ఈద్గాం ప్రభుత్వ ఉన్న త పాఠశాలను సందర్శించారు. ఈ సంద ర్భంగా పదో తరగతి విద్యార్థులతో మాట్లా డారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చక్కగా చదువుకోవాలని, మంచి మార్కులతో ఉత్తీర్ణు లై పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. పది విద్యా ర్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపా లని, విద్యార్థులకు ఉన్నతి, లక్ష్య కార్యక్ర మాలను చక్కగా నిర్వహించాలని, మోనూ ప్రకారం భోజనం అందించాలని సూచించా రు. పరీక్షల సహాయ కమిషనర్ సిద్ధ పద్మ, ప్రధానోపాధ్యాయులు నీరజ పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రవీందర్‌రెడ్డి

సెక్యూరిటీ గార్డుల నిజాయితీ

సెక్యూరిటీ గార్డులను అభినందిస్తున్న దవాఖాన సూపరింటెండెంట్ కాశీనాథ్

భైంసా, జనవరి 11 : ప్రభుత్వ ఏరియా దవాఖానలో ఇటీవల చికిత్స కోసం దవా ఖాన కు వచ్చిన చించాల గ్రామానికి చెందిన శ్రీజ రూ. 3,800 నగదును పొగొట్టుకుంది. విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు అన్వర్ ఖాన్ కు దొరకగా వైద్యులకు అందించారు. అంతే కాకుండా కుభీర్ మండలం నిగ్వా గ్రామానికి చెందిన అమృత రూ. 13 వేలు పొగొట్టుకోగా సెక్యూరిటీ గార్డ్ లక్ష్మికి ఆ నగదు దొరికింది. ఆమె వైద్య లకు అందించడంతో వైద్యులు శ్రీజను పిలిపించి రూ. 3,800, అమృత ను పిలిపించి రూ. 13 వేలను అందజేశారు. సెక్యూరిటీ గార్డులను గురువారం దవాఖాన సూపరింటెండెంట్ డా. కాశీనాథ్ పూలమల శాలువాతో అభినందించారు. ఎమ్మెల్యే రామారావు పటేల్ వీరిని అభినందించారు.

ఇథనాల్ పరిశ్రమను నిలిపివేసేందుకు కృషిచేస్తా

దిలావర్‌పూర్, జననరి 11 : దిలావర్ పూర్– గుండంపల్లి గ్రామాల మధ్యలో నిర్మి స్తున్న ఇథనాల్ పరిశ్రమ పనులు నిలిపివే సేలా కృషి చేస్తానని జడ్పీటీసీల జిల్లా ఫోరం కమిటీ అధ్యక్షుడు పత్తిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఇథనాల్ పరిశ్ర మను స్థానిక రైతులు జేఏసీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పరిశ్రమను తరలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లా మని పేర్కొన్నారు.

హామీలను అమలు చేయాలి

దిలావర్‌పూర్ జనవరి 11 : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సామరాజేశ్వర్‌రెడ్డి పేర్కొ న్నారు. అంతకు ముందు దిలావర్‌పూర్‌లో ని ఇథనాల్ పరిశ్రమను బీజేపీ నాయకులు గురువారం పరిశీలించారు. అనంతరం అక్కడే విలేకరులతో మాట్లాడుతూ రైతుబం ధును సైతం ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో రైతులకు అందించలేదని విమర్శిం చారు. నాయకులు మిట్టపల్లి రాజేందర్, బర్కుంట నరేందర్, ఉంగురాల రాజు, అర్జున్, ముత్యం, గోపు రాకేశ్ పాల్గొన్నారు.

లోకేశ్వరంలో..

లోకేశ్వరం, జనవరి 11 : ఎంపీడీవో కార్యాలయంలో పీఆర్టీయూ టీఎస్ క్యాలెం డర్ ఆవిష్కరించారు. జడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణ రెడ్డి, ఎంపీటీసీలు భోజన్న, పీఆర్టీయూ టీఎస్ అధ్యక్షుడు జట్ల రాజా రామ్, సురేశ్‌రావ్ కే రాజేందర్, పోతన్న, సర్పంచ్‌లు సంగెం నర్సయ్య, లక్ష్మణ్ పటేల్, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్ పాల్గొన్నారు.

నాలుగేళ్ల జైలు

నిర్మల్ అర్బన్, జనవరి 11 : పసి పాప ను అవమాన పర్చిన ఘటనలో ఒకరికి నాలుగేళ్ల జైలు శిక్షను విదిస్తూ గురువారం తీర్పు వెల్లడించినట్లు లైజన్ అధికారి ఎస్ఐ సక్రియా నాయక్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సారంగాపూర్ మండలం రవీంద ర్ నగర్ తండాకు చెందిన రాథోడ్ రాజేశ్ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. 19-11-2017లో తన ఇంటి నుంచి తల్లి దండ్రులు ఉంటున్న ఓ తండాలోకి వచ్చా డు. అక్కడ ఇంటి ఎదుట ఆడుకుంటున్న ఐదేళ్ల పసి పాపకు మాయమాటలు చెప్పి పొదల చాటుకు తీసుకెళ్లి అవమాన పర్చా డు. చిన్నారి కుటుంబ సభ్యులకు తెలు పడంతో తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా గురువారం నిందితుడిని కోర్టులో హాజరు పర్చారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై విశ్వాస్ రెడ్డి 9 మంది సాక్ష్యులను కోర్టులో హాజరుపర్చడంతో నేరం రుజువైంది. దీంతో జిల్లా ప్రత్యేక ఫాక్సో కోర్టు ప్రధాన న్యాయ మూర్తి కర్ణకుమార్ రాథోడ్ రాజేశ్‌కు నాలుగు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2000 జరిమానాను విధిస్తూ తీర్పును వెల్లడించారు.

ఆటల పోటీలు

సారంగాపూర్, జనవరి 11 : మండలం లోని బండరేవుతండాలో గల నానుమహా రాజ్ 31వ జాతర మహోత్సవాలను పుర స్కరించు కొని గురువారం క్రికెట్, వాలీ బాల్, జూనియర్ కబడ్డీ పోటీలను నిర్వ హించారు. ఈ పోటీల్లో చుట్టు పక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ నెల 14 వరకు పోటీలు జరుగుతాయని జాతర నిర్వాహకులు తెలిపారు.

బహుమతుల ప్రదానం

ముధోల్, జనవరి 11 : మండల కేంద్రం లోని రబీంద్ర హైస్కూల్‌లో హైదరాబాద్ చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాక రణ, ప్రజ్ఞా పోటీ పరీక్షల్లో విజేతలైన విద్యా ర్థులకు గురువారం బహుమతులను ప్రదా నం చేశారు. ఈ సందర్భంగా చిమ్మపూడి ఫౌండేషన్ భైంసా డివిజన్ కన్వీనర్ జాదవ్ పుండలిక్ రావు పాటిల్, నిర్మల్ జిల్లా తెలం గాణ ఉద్యమ ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ ఏ సాయినాథ్, కరస్పాండెంట్ ఏ రాజేందర్, పీసర శ్రీని వాస్ గౌడ్, నర్సయ్య పాల్గొన్నారు.

నేడు కల్యాణం

నిర్మల్ అర్బన్, జనవరి 11 : జిల్లా కేంద్రంలోని లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆల యంలో ఈ నెల 13న సాయంత్రం 4 గంట లకు గోదారంగనాథుల కల్యాణ మహోత్స వాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ పేర్కొన్నారు.

వేతనాలు విడుదల చేయాలి

తానూర్, జనవరి 11 : సమగ్ర శిక్షణలో పనిచేసే ఉద్యోగుల వేతనాలు వెంటనే విడు దల చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్ భూమన్న నాదవ్ కోరారు. ఎల్వి ఉన్నత పాఠశాలలో క్యాలెండర్‌ను ఆవిష్క రించారు. హెచ్ఎం నరేందర్ కుమార్, ఉపాధ్యాయులు గంగారాణి, మాధవరావు, సుదర్శన్, వెంకటేశ్, హరీశ్, గీత, హజారే శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక సమావేశం

భైంసాటౌన్, జనవరి 11 : శుక్రవారం ఎంపీపీ, వైస్ ఎంపీపీ పదవుల ఎంపికకు ప్రత్యేక మండల సర్వసభ్య సమావేశం నిర్వ హిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

వన్యప్రాణులను వేటాడితే చర్యలు

పెంబి, జనవరి 11 : వన్య ప్రాణులను వేటాడినా, అడవులను నరికినా చర్యలు తప్పవని డీఆర్వో ప్రతాప్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని లోతొర్యతండా, గుమ్మెన గ్రామాల్లో అడ వులు, వన్య ప్రాణుల సంరక్షణపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల్లో నిప్పు పెట్టడం వల్ల వన్య ప్రాణులకు, అడవులకు అటంకం కలు గుతుందన్నారు. అడవులను సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్వో కింగ్‌ఫిసర్, ఎఫ్ బీవోలు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అటవీ అధికారులు

నూనె గింజల సాగుపై దృష్టి సారించాలి

ఖానాపూర్ రూరల్, జనవరి 11 : రైతులు నూనె గింజల సాగుపై దృష్టి సారించాలని ఏవో ఆసం రవి కుమార్ పేర్కొన్నారు. (ఆర్)బావపూర్ గ్రామంలో గురువారం భార తీయ నూనె గింజల పరిశోధన కేంద్రం హైద రాబాద్ వారి సహకారంతో నూనె గింజల పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిం చారు. జేసీఎస్ 1020 రకం నువ్వు విత్తనాల ను రైతులకు పంపిణీ చేశారు. సర్పంచ్ వినేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతులకు వితనాలను అందజేస్తున్న ఏవో ఆసం రవికుమార్

పోషకాహారం తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, జనవరి 11 : రక్తహీనత నివారణకు పోషకాహారం తీసుకోవాలని మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత పేర్కొన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా నిర్మల్‌లోని రాంనగర్ ఆరోగ్య కేంద్రంలో మహిళా సాధికారిత కేంద్రం ఆధ్వ ర్యంలో ఎనిమి యాసే నిర్మల్ ముక్త్ ప్రోగ్రాం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైద్యా ధికారి శ్వేత, సూపర్‌వైజర్ మతిన్, సీవో రమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, మిషన్ శక్తి బృంద సభ్యులు జ్యోతి, మౌనిక, శైలజ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత

కూరగాయాల మార్కెట్ స్థలం పరిశీలన

మార్కెట్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ముధోల్, జనవరి 11 : ముధోల్‌లోని అంగడి బజార్‌లో శాశ్వత రైతు బజార్ నిర్మా ణానికి నాబార్డు జిల్లా అభివృద్ధి అధికారి వీరభద్రయ్య స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఆర్డీ రిలయన్స్ ఫౌండేషన్ తరపున, గ్రామ పంచా యతీ వారితో కలిసి సంయుక్తంగా రూ.16 లక్షలతో మార్కెట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇందులో పూర్తి స్థాయి సౌకర్యాలు ఉంటా యన్నారు. సీఆర్డీ నిర్మల్ జిల్లా డైరెక్టర్ రాజు, పంచాయతీ ఈవో పోతన్న, సర్పంచ్ రాజేందర్, ఎంపీటీసీ భూమేశ్ ఉన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్ : నిర్మల్, భైంసా, ఖానాపూర్ నియోజనవర్గాల్లోని ఆయా గ్రామాలు, పట్టణాల్లో ప్రభుత్వ, ప్రైవే టు పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహిం చా రు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరిం చారు. రంగురంగుల ముగ్గులు వేశారు. భోగి మంటలు కార్చి, పతంగులు ఎగురవేసి వేడు కలను ఘనంగా జరిపారు. పండుగ విశిష్టత ను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరిం చారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు, ఉపా ధ్యాయులు తదితరులున్నారు.

భైంసాటౌన్ : బహుమతులు అందుకున్న విద్యార్థులు

రికార్డుల పరిశీలన

సోన్, జనవరి 11 : నిర్మల్ మండలం ముజ్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటి డీఎంహెచ్‌వో రాజేందర్ సందర్శించారు. దవాఖాన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోగు లకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. సమయ పాలన పాటించాలన్నారు.

డెంటల్ క్లినిక్ సందర్శన

భైంసా, జనవరి 11 : నిర్మల్‌లోని వికాస్ పాఠశాల విద్యార్థులు గురువారం డెంటల్ క్లినిక్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా దంతా ల సంరక్షణ, దంతక్షయం, తదితర వ్యాధులపై సందేహాలకు సలహాలు ఇచ్చా రు. ప్రిన్సిపాల్ రఘు నాథ్, కరస్పాండెంట్ రవీనా, ఉపాధ్యాయులు ఉన్నారు.

గురుకుల పుస్తకాల అందజేత

ఖానాపూర్ రూరల్, జనవరి 11 : ఖానా పూర్ మండలం సూర్జాపూర్ గ్రామంకు చెంది న మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు సుద్దాల మహిపాల్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నాల్గో తరగతి విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలను అందజేశారు. మహిపాల్‌ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

పుస్తకాలను అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సుద్దాల మహిపాల్

వాఘా బార్డర్‌ను సందర్శించిన విద్యార్థులు

వాఘా బార్డర్‌లో సైనికులతో విద్యార్థులు

నిర్మల్ అర్బన్, జనవరి 11 : నిర్మల్‌లోని విజయ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా గురువారం వాఘా బార్డర్‌ను సందర్శించారు. పెరేడ్‌ను వీక్షించారు. ఆ బృందానికి అధ్యక్షత వహిం చిన అధికారికి పుష్పగుచ్ఛం అందించి సన్మా నించారు. వైస్ ప్రిన్సిపాల్ అంబారాణి, కర స్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ ఆదా కోసం చేతిపంపులు !

భైంసా, జనవరి 11 : భైంసా పట్టణంలోని మిషన్ భగీరథ పనులు దాదాపు పూర్త య్యా యి. కొన్ని ప్రాంతాలకు పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ నీరు నల్లాల ద్వారా అందు తున్నది. ఇంకా కొన్ని చోట్ల ఇప్పటికీ నీరు అందడం లేదు. ఆయా ప్రాంతాల్లో మున్సి పల్ ఆధ్వర్యంలో వేసి పవర్ బోర్ల ద్వారానే నీటి ట్యాంకులను నింపి నీరందిస్తున్నారు. దీంతో పవర్ బోర్ల వినియోగం, వీధి దీపాల నిర్వహణకు బల్దియాకు నెలకు రూ. 10 లక్షల వరకు విద్యుత్ బిల్లు వస్తున్నట్లు అధికా రులు చెబుతున్నారు. దీంతో విద్యుత్ బిల్లు, నిర్వహణ ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా పవర్ బోర్ల స్థానంలో చేతి పంపు లను బిగిస్తున్నారు. రాజీవ్‌నగర్, ఓవైసీ నగర్, సిద్దార్థనగర్, పూలేనగర్, తదితర ప్రాంతాల్లో 25 పవర్ బోర్లు గుర్తించి వాటి స్థానాల్లో చేతి పంపులను బిగించనున్నట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

చేతి పంపును పరిశీలిస్తున్న అధికారులు

పతంగుల దినోత్సవం

తయారు చేసిన పతంగులతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

కుంటాల, జనవరి 11 : మండలంలోని పెంచికల్‌పాడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ముందస్తు పతంగుల దినోత్సవం ఘనం గా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు వివిధ రకాల పతంగులను తయారు చేసి సంక్రాంతి పండగ ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రధానోపాధ్యాయులు ఎల్లన్న, సిబ్బంది ఉన్నారు.

గ్రామ దర్శిని సద్వినియోగం చేసుకోవాలి

కుభీర్, డిసెంబర్ 11 : గ్రామ దర్శినిని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ ఎండీ షరీఫ్ పేర్కొన్నారు. మండలం లోని రంజనీ గ్రామంలో భైంసా వేదం హైస్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థుల కు అవగాహన కోసం రెండు రోజుల పాటు చేపట్టిన గ్రామ దర్శిని కార్యక్రమం గురు వారం ముగిసింది. ఎస్ఐ హాజరై మాట్లా డారు. సర్పంచ్ రంగారావు, ఎంపీటీసీ పంతుల హన్మాండ్లు, వీడీసీ అధ్యక్షుడు ధన్గరి బాలాజీ, మాజీ వీడీసీ పంతుల దేవేందర్, ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, బాజిరెడ్డి, ఏడీలు బ్రహ్మజీ, నరేందర్, సాతం నిరంజన్, సాయినాథ్, వ్యాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ ఎండీ షరీఫ్